


"చి॥ చిరంజీవిని.

ఆశీర్వదించి వ్రాయునది—

కట్నం తీసుకుంటానంటూ వ్రాసిన నీ ఉత్తరం అందింది. కట్నం తీసుకునే విషయంలో నీలో వచ్చిన మార్పు మమ్మల్ని ఆశ్చర్యపరచింది. ఈ మార్పుకి మీ నాన్నగారు చాలా ఆనందిస్తున్నారు.

నీ ఇద్దరక్కయ్యల పెళ్ళిళ్ళు చెయ్యడానికి మీ నాన్నగారు పడిన అవస్థలూ, నేను పడిన మనోవ్యథా, అవన్నీ దృష్టిలో పెట్టుకుని నువ్వు కట్నం వద్దనడం నన్నెంతగానో సంతోష పరచింది న్యాయంగా. నీలాంటి కొడుకుని కన్నందుకు గర్విస్తాను కూడా!

తన కూతుళ్ళకిచ్చిందానికి రెట్టింపు నీ ద్వారా రాబట్టాలనే మీ నాన్నగారి మనస్తత్వాన్ని నేను సమర్థించలేకపోయినా, ఎదురు చెప్పలేక ఊరుకునేదాన్ని. అలాంటి వారిని మార్చగలిగావని నేను సంతోష పడ్తుంటే ఇంతలో నీ నిర్ణయంలో ఈ మార్పు నాకు అర్థం కావడం లేదు. నువ్వు చెప్పిన కారణాలూ ఇదివరకు నువ్వు ఖండించి మీ నాన్నగారితో ఎదురు వాదించినవే. మరికొంచెం వివరిస్తావనిఆశిస్తూ,

ప్రేమతో
నీ అమ్మ.

ఆ ఉత్తరానికి జవాబుగా నేనే ఇంటికి వెళ్ళాను.

—పక్కింటత్తయ్యగారు పంచదార అప్పు కోసం వచ్చి వెళ్తూ గుమ్మంలో నుంచుని అమ్మతో ఏమిటో ఓ గంట గుసగుసలాడి పోయారు. లోపలికొస్తున్న అమ్మ మొహం చూస్తే విషయమేదో చెప్పబోతున్నట్లే వుంది చూస్తున్నాను.

"వాళ్ళాడపడుచు కొడుకు పెళ్ళిట! నిన్నటి దాక 'ఉద్యోగంలేదు వాడికేం పెళ్ళి' అన్నారా! నిన్న ఎవరో వచ్చి పదివేలు కట్నమిచ్చి ఉద్యోగ మిప్పిస్తామన్నార్ట. వీళ్ళు ఒప్పేసుకున్నార్ట పిల్లనైనా చూడకుండా! ఏవుందీ.... ఆశ! ఆశ లేని దెవరికిలే!"— అమ్మమాటలో వుందో, నా మనసులో వుందోగాని చివరిమాట నన్ను భుజాలు తడుముకునేలా చేసింది.

"మనమేం వాళ్ళ ముక్కు పిండి వసూలు చెయ్యడంలేదు నీ కొడుకేం తెలివి తక్కువ వాడనుకున్నావా! వాళ్ళ స్థితి గతులన్నీ బాగా ఆకళింపు చేసుకున్నాడు గనకనే ఇస్తామన్నంత తీసుకోడానికి ఒప్పుకున్నాడు వాడు" అన్నాను.

ఫోంచేసి ఓ గంట నడుం వాల్చాక మధ్యాహ్నం అమ్మ వంటింట్లో టిఫిన్ ప్రయత్నాలు చేస్తోంది. వెళ్ళి తీరిగ్గా పీటవాల్చుకూర్చున్నాను.

'మీ కాబోయే మావఁగారు రైల్వేలో ఉద్యోగంగా.. పెళ్ళవగానే హనీమూన్ పంపిస్తారేమో. ఫ్రీ పాసిచ్చి!'—నవ్వుతూ అందమ్మ. నేను నవ్వలేదు.

"ఆ..ఆ....పంపిస్తారు! ఆ సంగతే చెప్పబోతున్నా. ఆయనగారి ప్రతాపం గురించి.... అవాళ నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో తిరిగి వెళ్ళిపోయేటప్పుడు చూశాను ప్రత్యక్షంగా! నేను ఫలానా అని ఆయనకి తెలీదు. టి. సి. కదా! ప్రయాణీకులందరి దగ్గరా ఒక్కో బెర్త్‌కి అయిదేసి రూపాయల చొప్పున అదనంగా, ఎలా దండుకున్నాడనుకున్నావ్, అమ్మా? నాకైతే చెడ్డ అసహ్యం వేసింది. దారికాపి దోపిడీచేసే దొంగలు గుర్తొచ్చారనుకో....ఆ క్షణాన్న ఉత్తరం రాద్దామనుకున్నాను, 'ఈ సంబంధం వద్దు నాన్నారూ' అని....కాని కాస్త తీరిగ్గా ఆలోచిస్తే అన్పించింది. ఆ అమ్మాయి నచ్చింది, నాతో పాటు మీ అందరికీ. అన్నీ బావున్నాయనుకున్నాక ఇప్పుడు కాదంటం సిల్లీగా వుంటుంది—సరే—నాన్నగారు రక్తం ధారపోసి నీతిగా నిజాయితీగా సంపాయించిందే గోళ్ళూడగొట్టి లాక్కుపోయారు మనకి దొరికినవాళ్లు... ఆయన అన్యాయంగా, లంచాలుపట్టి సంపాయించిందేదో ఇస్తానంటూ వుంటే మనం వద్దని తలదల్చడం ఏమిటి? అలాటి వాళ్ళ దగ్గర కట్నం తీసుకోకపోడం నేరం నా దృష్టిలో—రెట్టింపు కాదు....ఇలాంటి వాళ్ళ దగ్గర ఇబ్బడి ముబ్బడిగా లాగాలి నిజానికి!"—

నేనావేశంగా చెబ్తుంటే అమ్మ ఆశ్చర్యంగా వింటోంది.

"అయితే నీ దగ్గరా బెర్త్‌కి అయిదు రూపాయి అదనంగా పుచ్చుకున్నాడా?" అంది.


"ఆదేగా చెబ్తుంట! నేనెవరో ఆయనకి తెలీదుగా. ఎప్పుడో ఫొటో చూస్తే ఏంగుర్తు?"—

"నేనలా అనుకోలేదురా! పాపం నలుగురాడపిల్లల తండ్రి... కొడుకులు గూడా లేరని జాలిపడ్డాను" అంది.

"ఆఁ, నల్గురుకాదు. నలభై మంది కూతుళ్ళకైనా ఈజీగా చేసెయ్యగలడు పెళ్ళి"

* * *

ఈ పెనంతఃపానులోంచి.... దూరంగా.... ఒంటరిగా.... ఏ టాంక్ బండ్‌మీదికో.... నారూంపైన డాబామీదికో వెళ్ళిపోయి ఒంటరిగా ఆలోచించుకోవాలి... నన్ను నేను మిగుల్చుకోవాలి నాకు నన్నుమిగుల్చుకోవాలి అయాం లూజింగ్ మైసెల్ఫ్ ఆడుగ్గువుందుకు వేశాను.



"హలో గురూ! కేంపులెక్కువయ్యాయి మధ్య.... మొన్న శనివారం మధ్యాహ్నం నువ్వలా వెళ్ళగానే నీ కోసం ఎవరో అమ్మాయి వచ్చింది!" అన్నాడానంద్.

"అమ్మాయా! ఎవరబ్బా?" నేనాశ్చర్యపోతుం డగా, అప్పుడే ఆ విషయం తట్టినట్టు అదాట్న లేచి నిటారుగా నించుని ఆనంద్

"మీ ఫియాన్సీ కాదుగదా? అయితే అదృష్ట వంతుడివి గురూ! అద్భుతమైన సెలక్షన్!" అన్నాడు నా గుండె చిత్రంగా స్పందించింది.

"నిజమా? ఛా! ఆ అమ్మాయెందుకొస్తుందీ యిక్కడికి? ఇంకెవరో.... అయినా నా కోసం అమ్మాయిలెవరొస్తారబ్బా....!?

"ఏ(వబ్బా.... ఏం తక్కువట నీకూ? సర్లే గానీ.... ఇదిగో.... మంగళవారం సాయంత్రం లోపు వస్తే, ఈ అడ్రస్‌కి తప్పకుండా రమ్మని చెప్పమన్చెప్పి ఇదిచ్చి వెళ్ళింది" అంటూ ఆనంద్ జేబులోంచి చిన్న కాగితం మడత తీశాడు.

అమాంతం లాక్కుని విప్పి చూశాను. ఇంకేం.... సందేహం లేదు.

వాసంతి—కేరాఫ్ బి. ఆదినారాయణ అడ్వొకేట్.

టూరిస్ట్ హోటల్ వెనుక, బర్కత్‌పూరా.

క్లియర్‌గా వుంది అడ్రెస్.

సాయంత్రం వరకూ సీట్లో ఎలా కూర్చున్నానో, ఏం వర్క్ చేశానో నాకే తెలీదు మధ్యాహ్నం లంచ్ టైంలో ఆనంద్ నన్ను బలవంతపెట్టి తన్తోపాటు మరో ముగ్గురికి టిఫినూ, టీతోపాటు స్వీట్ కూడా ఇప్పించుకునిగాని వదల్లేదు.

"అదృష్టవంతుడివిగురూ! అరేంజ్‌డ్ మేరే జయితేనేం అన్నీ రుచూస్తున్నావ్" అని అభినందిస్తూంటే మిత్రబృందం. మనసు గాల్లో తేలిపోయింది. ఆ సాయంత్రాన్ని వాసంతితో కలసి ఎలా ఎంజాయ్ చెయ్యాలో వూహించుకుంటుంటే ఏదో థ్రిల్లింగ్‌గా వుంది. ఇంటర్‌కేస్టూ, లవ్ మేరేజ్ వంటి రిస్క్‌తో కూడిన వ్యవహారాల జోలికి ప్రాక్టికల్‌గా వెళ్ళే సాహసం చెయ్యకపోయినా ప్రతి వాడికీ ఆ మోజు కాస్తోకూస్తో వుంటుందనిపించింది.

* * *

చేతిలోవున్న చీటీతో గేటు మీదున్న ఇంటి నంబర్ తేలిగ్గానే పోల్చుకున్నాను. గేటు తీసుకుని లోపలికడుగుపెట్టూంటే క్రికెట్ బేటూ, బంతీ పట్టుకుని ఒక్కడే ఆడుకుంటూన్న ఓ పదేళ్ళ కుర్రాడు ఓ క్షణం 'ఎవరా' అన్నట్టు చూసి ఎవరుకావాలనైనా అడక్కుండా లోపలికి తుర్రుమన్నాడు.

"అక్కా! వాసంతక్కా.... మీ బావగా రొచ్చారు.... అదేనక్కా.... ఆరోజు వరంగల్లో నిన్ను చూడ్డానికి రాలే?— గట్టిగా అరుస్తున్నాడు లోపలికెళ్తూ.

"షటప్! వెధవా. 'ఎవర్రా బావగారు?" కర్టెన్ తొలగించుకుని తొంగి చూసిన కళ్ళు తాలూకు శాల్తీ బైటికొచ్చింది నన్ను చూసి. పద్దెనిమిదేళ్ళుంటాయేమో, షెల్వార్ కమీజుల్లో వుందా అమ్మాయి.

"నమస్తే—మీరు చిరంజీవిగారే నా.... నిజంగా చిరంజీవి కండి. ఐమీన్.... 'నూరే

శ్మాయుష్మ' అనగూడదుగా పెద్దవాళ్ళని. ఇప్పుడే తల్చుకున్నాం. కూర్చోండి.... వాసంతి వస్తుందిప్పుడే మంచినీళ్ళు కావాలా?–' నాసమాధానం వినకుండానే లోపలికి వెళ్ళిపోయింది.

ఇందాకటి కుర్రాడు నా వేపు దొంగ చూపులు చూస్తూ బైటికివెళ్ళిపోడం చూస్తే నవ్వొచ్చింది. గుర్తొచ్చింది.... ఆరోజు చూశానీ అబ్బాయిని.

ఇందాకటమ్మాయి, మంచినీళ్ళ గ్లాసూ. రెండు కప్పుల్లో టీ ట్రేలో పట్టుకొచ్చింది. వెనకే వాసంతి.

"హలో!" అన్నాను ఉద్వేగంతో.

పలకరింపుగా నవ్వీనవ్వనట్టు నవ్వింది వాసంతి.

"మొన్న ఆఫీస్‌కి వచ్చార్టగా.... జస్ట్.... మీరొచ్చేముందే నేను వెళ్ళిపోయాను. మా వూరు వెళ్ళి పొద్దున్నే వచ్చాను"—అన్నాను. ఆమె మాట్లాళ్ళేదు.

మంచి నీళ్ళు తాగి గ్లాసు ట్రేలో వుంచి ఆమె అందించిన టీ కప్పు అందుకుంటూ మళ్ళీ నేనే అన్నాను.

"వస్తున్నట్లు ముందు లెటర్రాయకపోయారా పాపం మీరు ఆఫీస్‌కొచ్చి...."

"అనుకోలేదు వస్తానని.... శుక్రవారం సాయంత్రం మీనాన్నగారిఉత్తరం వచ్చింది"—

గతుక్కుమన్నాను. చెయ్యి వణికి కప్పులోనికి టీ సాసర్లో ఒలికింది. ఆ అమ్మాయి కళ్ళు వాల్చుకుని దీర్ఘంగా ఆలోచిస్తున్నట్టు కూర్చున్న తీరు నన్ను కలవరపెట్టింది. మా నాన్నగారి ఉత్తరానికీ తను రావటానికీ సంబంధం....?

"ఏం రాశారు మా నాన్నగారు?"— ఆత్రంగా ప్రశ్నించాను.

"టీ తీసుకోండి ముందు- తీరిగ్గా మాట్లాడుకుందాం"—అందికొంతంగా- నాకుచిరాకేసింది. పొద్దుట్నించీ వున్న మూడంతా ఒక్కమాటతో చెదిరి పోయింది. ఆ అమ్మాయి నా మీద యుద్ధం ప్రకటించటానికి వచ్చిందన్న భావన నాకు చెడ్డ అవమానంగావుంది. పైగా ఆఫీసుకి వెళ్ళిందిట, ఏమనుకుంటారు నా ఫ్రెండ్స్. కొలీగ్సూ.

ఇద్దరం మౌనంగా టీ సిప్ చేస్తుంటే నేను మనసుని యుద్ధానికి సమాయత్త పరుస్తున్నాను.

నా ఉత్తరం చూస్తూనే, వాళ్ళకి రాసేశార్ట నాన్న. కాస్తాలస్యం చేస్తే మళ్ళీ నా బుద్ధి ఎక్కడ మారిపోతుందోనని.

ఆలోచనల్తో టీ తాగడం పూర్తయింది—


"మనం అలా మేడమీది కెళ్ళి కూర్చుని మాట్లాడుకుందాం" అంటూ లేచింది వాసంతి. పెళ్ళి చూపుల్లో కన్పించిన ఆమె అణకువ, అమాయకత్వం నా భ్రమ కాదు కదా అన్పిస్తోందామె చొరవ చూస్తుంటే.

గుండ్రంగా మెలికెలు తిరిగిన మేడమెట్లు. బాల్కనీ మీదికి ప్రాకిన రాధా మాధవం. కాచిగూడా స్టేషన్లో వచ్చీపోయే రైళ్ళ రొద మధ్య మధ్య.

"ఏం రాశారు మా నాన్నగారు? కట్నం కావాలన్నారా?"—కాదని తెల్సు అందుకే, సూటిగా ధైర్యంగా సంభాషణలోకి దిగాను.

"కట్నం అంటే క్యాష్ మాత్రమే అని మీ ఉద్దేశ్యమా?" సూటిగా దూసుకొచ్చింది బాణంలా ఆ మాట. స్టీమ్ వదుల్తున్న ఇంజన్

బహుమతి —ఉత్తమ్






రికార్డు

"అమెరికాలో ఒక వ్యక్తి 150 గంటలు ఏకబిగిన మాట్లాడి ప్రపంచ రికార్డు స్థాపించాడట" అన్నాడు గోపాలరావు. భూపాలరావుతో,

"నర్లే! మా ఆవిడ పెళ్ళయిన 20 ఏళ్ళ నుంచీ అలా మాట్లాడుతూనే వుంది" అన్నాడు భూపాలరావు.

—ఆర్యమ్. రవీంద్ర (బొంబాయి)

రొదతో తప్పని సరైనట్టునే వహించిన మౌనం నాలో ఏదో తెగింపుని ప్రవేశ పెట్టింది.

"చూడండీ...కట్నం అంటే క్యాష్ మాత్రమేనని నా ఉద్దేశ్యం ఎంతమాత్రంకాదు. లాంఛనం, బహూమతి, కానుక, ఇలా ఏ పేరు పెట్టి ఏ రూపంలో అవతలి పార్టీనుంచి ఏం వసూలు చేసినా అది కట్నమే అవుతుంది చట్ట రీత్యా కూడా. 'బరువూ' బల్లకింద చెయ్యి. అమ్యామ్యా. ఏ పేరు పెట్టుకున్నా లంచం లంచమే కదండీ!"—కసిగా అన్నాను. ఆమె కొద్దిగా విస్తుపోయినట్టు కన్పించింది.

"మొదట్నుంచీ నా పాలసీ కట్నం తీసుకోకూడదనే. మిమ్మల్ని చూశాక్కూడా మార్పేం లేదు నా నిర్ణయంలో–" నెమ్మదిగా చెప్పుకు రాబోయాను.

"నాకు తెల్సండీ.... తెల్సు గనకే ఒప్పుకున్నాను పెళ్ళి చూపులకి! మీలాంటి వాడెక్కడా కన్పించకే, పిల్లకంటే ముందు కట్నం ఎంతిస్తారని చూసుకునే వాళ్ళముందు తలొంచుక్కూచో లేకే, పెళ్ళి చూపులంటే ససేమిరా అనేదాన్ని. ఇంట్లో వాళ్ళు మొండిఘటం, తిక్కపిల్ల అని ఎన్నన్నా సహించేదాన్ని"— ఆ అమ్మాయి గబగబా అన్న ఈ మాటలు నాకు ఆశ్చర్యం కల్గించాయి. కట్నమంటే ఇచ్చుకునే వాళ్ళ స్తోమతా, పుచ్చుకునేవాళ్ళ దయాదాక్షిణ్యాలకి సంబంధించిందే అనుకున్నానుగాని ఆ విషయంలో అమ్మాయిలకీ అభిరుచులంటూ అభిప్రాయాలంటూ వుంటాయన్న విషయం తట్టలేదు నాకు. అవును మరి. మరో అయిదు వేలిస్తే మరింత అందమైన, చదువుకున్న వరుళ్ళు దొరికేవారని గుణిసే అక్కలే తెల్సు నాకు. ఏ తెరలూ, మొగమాటాలూ లేకుండా



### మంచిది

"ఏమండీ! ఒకో సినీతార ఒకో సబ్బు వాడుతుంది. ఎందుకండీ!" అడిగింది తాయారు తాతారావుని

"శరీరం తీరును బట్టి సబ్బు వాడతారు. నా వంటికి సున్నిపిండి మంచిది" అన్నాడు తాతారావు

-ఎన్. రాణీ మాలినీదేవి (జమిదెంటకూరు)

నేను తనకి నచ్చిన కారణాన్ని స్పష్టం చేసిన వాసంతి మాటలు నన్ను ముగ్ధుణ్ణి చేశాయి. ఏ మూలనో బలహీనపడబోతున్న నా నిర్ణయానికి బలం కూర్చుకుని కారణం ఆమెకి వివరించాలి. తప్పదు.

—"మీ కోపం వస్తే రావొచ్చు. బాధ పెడ్తే క్షమించండి. నాకు లంచగొండితనం అంటే పరమ అసహ్యం. అదే లేకపోతే మనదేశం ఎంతో, ఎంతో ముందుకు పోయేదీ పాటికి ఎంతో ప్రగతి సాధించేది: నామటుకు నేను నా పరిసరాల్లో ఎక్కడా దాన్ని సహించ లేను. నిన్నగాక మొన్న.... నా సబార్టినేటు తను పుచ్చుకునేదగాక చూసిన పాపానికి నాకూ షేరివ్వబోతే పైకి రిపోర్ట్ చేసి తక్షణం డిస్మిస్ చేయించాను. అలాంటిది నాకాబోయే మామ గారు.... నా కళ్ళెదటే, నా దగ్గరే.... అయాం సో సారీ టుసే.... జస్ట్ ఐ కుడ్ంట్ బేరిట్"

ఆ అమ్మాయి ముఖంలో ఆయువు పట్టున దెబ్బతిని విలవిల్లాడ్తున్నట్లు బాధ. నేను పట్టించుకోలేదు.

"కట్నం కోరడాన్ని సమర్థించలేరు గాని లంచం పుచ్చుకోడాన్ని సమర్థిస్తారా? దారి మధ్యలో రైళ్ళాపి ప్రయాణీకుల్ని దోచుకునే దోపిడీ దొంగలగురించి వినే వుంటారు మీరు. అంతకన్నా ఇదేం మెరుగ్గా తోచలేదు నాకు....' —నన్ను నేను సమర్థించుకునే వాగ్ధోరణిలో గమనించలేదు—ఆమె చెంపల మీంచి రెండు ముత్యాలుజారి కిందికి పడ్డానికి సిద్ధంగా వున్నాయి. చటుక్కున లేచి వెళ్ళి లైటు వేసి గోడమీద వంకరగాలేని పెయింటింగ్‌ని సరి చేసినట్టు చేసి వచ్చి కూర్చుంది. కళ్ళ నీళ్ళు నాక్కన్పించకుండా చేసుకునే నెపం అని నాకర్థమైపోయింది. అమ్మతో విన్నటినా సంభాషణ వెన్ను చరచినట్టు జ్ఞాపకం వచ్చింది. నిజంగా ఆమెని బాధపెట్టి చులకన చెయ్యటం నా ఉద్దేశ్యంకాదు. అదే చెప్పబోయాను అపోల జెటిగ్గా. అప్పటికే ఆమె మొదలెట్టింది.

"లంచగొండి తనాన్ని సమర్థిస్తానని ఎందుకనుకున్నారు? నాకు నచ్చిన భర్తని ఎన్నుకోడానికి వున్నట్లుగా అవకాశం తల్లి దండ్రుల్ని ఎన్నుకోడానికూడా వుంటే తప్పకుండ లంచగొండి కాని తండ్రినే ఎన్నుకునేదాన్ని! ఆయన కెరీర్ సగం అయ్యాక పుట్టినదాన్ని, ఆయన కూతుర్ని. నేనెలా మార్చగలను ఆయన్ని? అయినా మా నాన్న దోపిడీ దొంగయితే మీరు దొంగలముఠా నాయకుడి పని చేస్తారన్న మాట!"

నా కర్థం కాలేదు. ఆమె కొనసాగించింది.

"....దొంగలు దోచుకున్న దాంట్లో ముఠా నాయకుడికి భాగం తప్పదుగదా! ఇవ్వకపోతే ఘరానాగా, దౌర్జన్యంగా లాక్కుంటాడు! భాగం యిస్తే దొంగతనం చేసుకోడానికి అడ్డు చెప్పడు! మీ సబార్డినేటు తీసుకునే లంచంలో షేరక్కర్లేదుగాని మీ కాబోయే మామగారు తీసుకునే లంచంలో షేర్ డిమాండ్ చేసేందుకు మీకు హక్కుంది! పాలసీలూ, ఆదర్శాలూ ఇంత ఫ్లెక్సిబుల్ అనుకోలేదుస్మండీ.... మా నాన్న కంటే ఎక్కువ లంచాలుపట్టే ఇంజినీర్లూ కంట్రాక్టర్లూలేరూ....? తలలు మార్చే పెద్ద మనుషులున్నారే.... వాళ్ళ దగ్గరైతే యింకా ఎక్కువ షేర్ తీసుకుని ఇంకొంచం ఎక్కువే లంచగొండితనం నిర్మూలించొచ్చునే.... ఇంకా ఎక్కువ దేశసేవచేసిన వారయ్యే వారు!...." ఆమె క్షణం ఆగి మళ్ళీ అంది.

"మీకు లంచగొండితనమంటే అసహ్యం కదూ!?

ఆమె వాక్ప్రవాహంలో నిర్ఘాంతపడి కొట్టుకుపోతున్న నేను ఉలిక్కిపడ్డానా ప్రశ్నతో.

"చూడండీ.... అదే కారణం అన్చెప్పి మీరు మా సంబంధం రిజెక్ట్ చేసివుంటే, నాకు మీ మీద గౌరవం రెట్టింపయి వుండేది. ఆ షాక్‌తో మా నాన్నకి తగినబుద్ధి చెప్పినవారయ్యేవారు.... మీ ఉద్దేశ్యం మా నాన్నకితగినశాస్తి చెప్పాలనే కదూ! నన్ను పెళ్ళి చేసుకుని ఇవాళ టీవీ, స్కూటరూ, ఫ్రిజిడేరూ-రేపట్నుంచి ఏటేటా ఇన్‌స్టాల్‌మెంట్సులో వాచీ, రేడియో, పెన్నూ, టైపిన్నూ అంటూ కోరుతూపోతే ఆ హిరణ్యాక్షవరాలన్నీ తీర్చడానికి ఆయన ఇంకా ఎక్కువ లంచాలు తీసుకోడం మొదలెట్టరని ఏం నమ్మకం మీకు? అసలీకాలపు అల్లుళ్ళివన్నీ కోరడంవల్లనే, కట్నంలేందే పెళ్ళి మాటెత్తక పోడంవల్లనే, ముందు జాగ్రత్తకోసం నాన్న లాటి వాళ్ళంతా అక్రమ సంపాదనకి దిగుతున్నారని ఎందుకనుకోరు? నన్నడిగితే, మీ లాంటి వాళ్ళే వాళ్ళని ప్రోత్సహిస్తున్నారంటాను!

ఆ ఆర్గ్యుమెంటుకి, ఆరోపణలకి ఏం సమాధానం చెప్పను?

ఆ అమ్మాయి ముఖం క్రమంగా సౌమ్యంగా


ప్రఖ్యాతి చెందిన!

ఖటావ్ మిల్లు వారి

★ 100% పాలియష్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2×2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు... వగైరాలకు

విజయ షోరూమ్

ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పిటల్ రోడ్డు,
గవర్నరుపేట...... విజయవాడ-2.





నూతన యవ్వనం పొందండి. సంతానవంతులుకండి!
చర్మవ్యాధుల నుండి విముక్తులుకండి!

హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స, పోస్టుద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారం భీమవరం షణ్ముఖ లాడ్జిలందు ఉ. 8 నుండి సా. 6-30 వరకుక్యాంపు కలదు.

డా. డి. మార్కండేయులు ఆయుర్వేదభిషక్

సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు పోర్టురోడ్, గుడివాడ. 521301, ఫోన్స్: 522, 540

మారింది. ఆవేశపుస్థాయినుంచిదిగి నెమ్మదిగా, నచ్చచెబ్తున్నట్లుగా మారిన గొంతుకతో అంది.

"మీకు మీరే ఎంత అన్యాయం చేసుకుంటున్నారో తెలుసా?"

"నేనా?"- చాలా సేపటి తర్వాత, ఆశ్చర్యంతోనే నోరు విప్పాను.

"అవును.... స్వతహాగా కట్నాలకి వ్యతిరేకం అయివుండీ, లంచగొండితనాన్ని అసహ్యించుకునే వారై వుండీ.... రెండు గొప్ప లక్షణాల్ని చాలా ఘోరంగా, వక్రంగా, అర్థం లేకుండా లింక్ చేసి...."

ఆ గొంతులో "ఐ పిటీయూ మిస్టర్ చిరంజీవీ" అన్న ధ్వని! చటుక్కున లేచి నిలబడ్డాను. వెళ్ళిపోవాలి.... ఈ మహా ప్రవాహం నుంచి, ఈ హోరుగాలిలోంచి, ఈ పెనుతుఫానులోంచి.... దూరంగా.... దూ.... రం.... గా.... ఒంటరిగా.... ఏ టాంక్ బండ్ మీదికో.... నా రూంపైన డాబా మీదికో.... పోయి ఒంటరిగా ఆలోచించుకోవాలి! ఆలోచించుకోవాలి.... నన్ను నేను మిగుల్చుకోవాలి.... నాకు నన్ను మిగుల్చుకోవాలి. అయాం లూజింగ్ మైసెల్ఫ్ అడుగు ముందుకి వెయ్యబోయాడు.

"ప్లీజ్.... ఒక్క క్షణం"-

ఆగకుండా వుండలేకపోయాను.

"....నేనేదో తెలుగు సినిమా డైలాగ్స్, నవలల్లోడైలాగ్స్ చెబ్తున్నాననుకోకపోతే...."

నవ్వు రాబోయింది. తమాయించుకుని పూర్తిగా ఆమెవైపు తిరిగి ఒకడుగు ముందుకువేసి, "చెప్పండి"- అన్నాను.

ఆమె కొన్ని క్షణాలు తలవంచుకుని మౌనంగా, మొహమాటంగా వుండిపోయింది. తర్వాత మెల్లిగా తలెత్తి అంది.... "ఇప్పటి వరకూ ఇంట్లో వాళ్ళ 'మొండిఘటాన్ని'. ఇక నుంచి పై వాళ్ళకీ 'గంపగయ్యాళి'ని.... అందుకు నాకేం బాధగాలేదు.... మనుషులు నానాటికీ ఎందుకు మెటీరియలిస్టిక్ అయిపోతున్నారో అర్థంకావడంలేదండీ. ప్రతి చిన్న పనికీ 'లాభం ఏమిట'ని చూసుకునే ఈ రోజుల్లో ఒక ఆదర్శమనేది చాలా అపురూపం అయిపోయింది. అసలా పదమే హాస్యాస్పదమైపోయింది. నవలల్లోనూ సినిమాల్లోనూ తప్ప విడిగా ఆ పదంవాడితే నవ్వుతున్నారు.... ఆదర్శమనేది ఓ ఆయుధమా చెప్పండి.... ఎవర్నో ఉద్ధరించడానికీ, ఎవరికో బుద్ధిచెప్పడానికీ, అందులో మీకేం తృప్తీ ఆనందంలేవూ? 'అదంతా ట్రాష్. ఆ ఇల్యూషన్స్‌లోంచి బైటపడ్డాను. నాకిప్పుడు లాభం రావడమే ముఖ్యం, అని మీరనుకుంటే నేనేం చెప్పలేను. అదేం కాదంటే మా నాన్నని వదిలేయ్యండి. ఈ దేశంలో నిజాయితీని పట్టుకువెళ్ళాడ్తూ ఛాదస్తులనిపించుకుంటున్న గుమాస్తాలూ, బడిపంతుళ్ళూ చాలామంది వున్నారు. వాళ్ళకి ఆడపిల్లలకి కొదవుండదు. ఇంతకాలం పెంచుకున్నారే. ఆ మొక్కని మొదలంటా ఎందుకు నరుకుతారు? మీ ఆదర్శం అలాంటి వాళ్ళకైనా సాయపడకూడదూ...."

ఆమె గొంతులో సిన్సియారిటీకి, ఆ కళ్ళల్లో మెరిసిన తడికి, నన్నెవరో మొదలంటా కుదిపేసినట్లయింది- అబ్బా.... ఈమె నన్నేం చేస్తోంది. నన్నెందుకిలా ఊపిరాడనివ్వకుండా చుట్టేస్తోంది. ఇక్కణ్ణుంచి బైటపడలేనా....?

"నన్ను.... నన్నాలోచించుకోనివ్వండి ప్లీజ్.... లీవ్ మి.... లీవ్ మీ ఎలోన్...."

దాదాపు బ్రతిమాలినట్లే అని గబగబా మెట్లన్నీ దిగేశాను. చివరి మెట్టుదిగుతూంటే ఎందుకో స్ఫురించింది. అడిగాను తలెత్తి-

"మీరు వరంగల్ ఎప్పుడు వెళ్తున్నారు?"

జవాబు పైనుంచిరాలేదు. ప్రక్కనుంచి వచ్చింది.

"రేపు 'కృష్ణా'లో వెళ్తోంది. మరి నాల్రోజులుండమందామంటే పెద్దనాన్న ట్రంకాల్ చేశారిందాక'-వింధ్య.

రూంకి చేరుకున్నాను. డాబా మీద వెన్నెట్లో ఒంటరిగా.... ఒంటరిగా, ఏకాంతంగా, ఉహుం, నా ఆలోచనలు ఒంటరితనాన్ని కోల్పోయాయి. వాటి మధ్యకి వద్దనుకున్నా వాసంతి ఆలోచనలూ, ఆర్గ్యుమెంట్స్యూవచ్చి చేరుకుంటున్నాయి. మెల్లిగా రావడంకాదు. ఓ ప్రభంజనంలా చుట్టేస్తున్నాయి. నాకిక ఏకాంతంలేదు, రాదు. దొరకదు. నేను హిమాలయాల్లోకి పారిపోయినా ఆమె, ఆమె ఆర్గ్యుమెంట్స్ నా వెంటే వుంటాయి. నన్ను వెంటాడ్తూనే వుంటాయి. 'వాసంతీ ఆ రోజు వరంగల్లో నిన్ను చూశానా? లేదు ఇవాళే.. ఈసాయంత్రమే నిన్నుచూశాను. అసలైన నిన్నుచూశాను. ఈ ప్రభంజనం వెనుక మలయమారుతంవుంది. ఈ జలపాతపు హోరు వెనుక మందాకినివుంది. నీలో నాక్కావల్సిన, నాకునచ్చే ఆస్పెక్ట్ ఏదో వుంది. ఈ ఫ్రాంక్‌నెస్, ఈ ఫర్మ్‌నెస్. వీటి వెనక విస్తృతమైన ఆలోచనవుంది. ప్రతిపక్షం వాడినైన నా పట్లగూడా ఓ అవగాహనవుంది. ఆ మెదడు నాక్కావాలి. తడి స్పర్శవున్న ఆ హృదయం నాక్కావాలి" క్రిందివాళ్ళ గోడ గడియారం మూడు గంటలు కొట్టింది. ఇంకా మూడు గంటలు! "వాసంతీ! సీ యూ" ప్రశాంతంగా కళ్ళుమూసుకున్నాను.

(ఆంధ్రభూమి సచిత్ర వారపత్రికలో ప్రచురించిన మల్లాది వెంకట కృష్ణమూర్తి కథ 'రెండు రెళ్ళు ఆరు' చదివాక కల్గిన (ఆవేదన) ఆలోచనతో —మీలా)



## ఆశ్చర్యం!

"నీకు ఎక్కువ ఆశ్చర్యం కలిగించిన విషయం ఏమిటి?" అడిగాడు సుబ్బారావుని, అప్పారావు

"నా దగ్గర్నుంచి చదవడానికి తీసికెళ్ళిన అపురూపమైన పుస్తకాల్ని ఎదురింటి వాళ్ళు తిరిగి ఇచ్చేయడం" అన్నాడు సుబ్బారావు.

—పి. రాజేశ్వరి (గుంతకల్)

రైలాట —ఎన్. రవిశంకర్

